అడల్ట్స్ ఓన్లీ కథ!


# నాగస్వ

ఆమె మెల్లగా ౨టు చూసింది. అతను ఇటే చ ాస్తున్నాడు. ఆమె చూపు ు తిప్పుకుంది. పనికి ఉపక్రమిం )ంది. చీర కొంచెం పైకి ఎత్తింది.

అతను ఆమెనే చూ స్తున్నాడు తమకంగా, తదేకంగా

ఆమె తల దించుకు ంది. మోకాలివరకూ చీర ఎ కచ్చాపోసి బిగించింది. మాసిన తువ్వాలు చీరపై కట్టింది. జడ సిగవేసింది. తల కని పించకుండా గుడ్డ కట్టింది.

ఇప్పుడామె అందాలు మరింత ఒంపు తీరాయి. సొంపు తేలాయి.



అవి స్పష్టంగా అతనికి కనిపిస్తున్నాయి. కవ్విస్తున్నాయి.

ఆమె అనుమానంగా తల పక్కకు తిప్పి చూసింది.

సందేహం లేదు, తననే చూస్తున్నాడు ఆశగా, ఆబగా

ఆమె గమేల అందుకుంది. కుప్పలోంచి ఇసుక లెక్క తీస్తూ పక్కనే చిన్న కుప్ప పోసింది. దాన్ని వాయి కట్టి సిమెంట్ బస్తా మూతి విప్పింది. వాయి కట్టిన ఇసుక పోసింది.

పార అందుకుంటూ చూసింది.

అతను శ్యామలరావు. ఆ ఇంటి యజమాని.

ఆమె నాగమ్మ. ఆ ఇంటికి పనికి వచ్చిన ఆడకూలీ.

ఆడకూలీ అయినా మగరాయుడిలా పనిచేస్తుంది. మగకూలీలు చేసే లన్నీ తనూ చేయగలదు. చేస్తుంది కూడా. అందుకే కూలీ డబ్బులు మగకూ ఇచ్చినంత ఇస్తేనే పనిలోకి వస్తుంది.

అందుకు కాంట్రాక్టర్ ఏడవడు. సంతోషంగా ఇస్తాడు. ఔను మరి. నాగ ఒక్కత్తె ఇద్దరి మనుషుల పని చేస్తుంది. నాగమ్మ ఒక్కత్తె ఇద్దరు మనుష్యుల్లా ర్దస్తుగా వుంటుంది. నాగమ్మ తిని తీరిగ్గా ఒళ్ళు పెంచే రకం కాదు. కాయక చేస్తూ ఒళ్లు పెంచే రకం. అందుచేత పిప్పిళ్ళబస్తాలా కాకుండా వడ్డాది పాప గారి బొమ్మలా పుష్టిగా, బలంగా వుం

ది. సిమెంట్ కలపడం అయిపోయ అందులో నీళ్ళు తెచ్చి పోసింది. కిందామీదా బాగా కలిపింది. త ఇటుకలు తెచ్చి కుప్పవేసింది. అన్నీ అమర్చిపెట్టేస అయ్యవారిలా వచ్చా కాంట్రాక్టర్ మేస్త్రి.

డాబామీద పిట్టగోడ, మెట్ల ఫినిషింగ్ పని శ్యా రావు చేయిస్తున్నాడు. ఆ పని చేయడానికి ఒప్పుకున్న కాం ్టర్ మేస్త్రీ అతడే.

మేస్త్రి రాగానే శ్యామలరావు అతనితో కాస్సేపు మాట్లాడాడు. నితో మాట్లాడుతూ కూడా మధ్యమధ్యలో నాగమ్మ వంకే చూస్తున్నా ఆర్తిగా, అకలిగా. డాబామీద కట్టు పని మొదలైంది. సున్నం అయిపోతే సున్న ఇటుకలు లేకపోతే ఇటుకలు తెచ్చి నాగమ్మ అందిస్తోంది. ఆ పనిలో ఆమె ఒ నప్పుడల్లా శ్యామలరావు చూపు నిలిపి చూస్తున్నాడు.

నాగమ్మ అందాలు శ్యామలరావును ఊరిస్తున్నాయి, ఉడికిస్తున్నాయి.

సమయం పదిన్నర కావస్తోంది. గోడ నాలుగు వరుసలు పైకి లేచా అంతవరకూ ఏకబిగిన కట్టిన మేస్త్రి సిమెంట్ తొట్టెలో తాపీ పడేసి-

''పిల్లా! ఇంక నావల్లకాదు. నాకు మూడ్ లేదు. ఏటి సేస్తవో సెయి అన్నాడు.

''మూడు నేదని నాతో అంటే ఏటి నాబం. ఎల్లి అత్తనట్టుక ఏలాడు'' అంది కిసుక్కున నవ్వుతూ..

''అంత సీను లేదు దానికి. ఆ ధ్యాస ఎప్పుడో పోయిం అన్నాడు మేస్త్రి.

''అందుకేనేటి అలా ఇరగబడిపోతున్నావ్'' అంది.

-వేగి రామచంద్రరావ్

మేస్త్రీ పకపక నవ్వాడు.

శ్యామలరావు పగలబడి నవ్వా ). నాగమ్మ చిన్నబుచ్చుకుం ). మేస్త్రీ నవ్వు తూనే డబ్బులు తీసి ఇస్తూ ''ఎల్లి ుక్క పట్టుకురా. సుక్క పడ తేనేగానీ మనకి మూడు రాదు'' అన్నాడు.

ఆ మాటలకు ''మనకేటి మన. నన్ను కలపక'' అని సాగద స్తూ టీ తీసుకు రావడానికి స్టీలు కేరియర్ కోసం శ్యామలరావు ఇంట్లోకెళ్లి ంట గది దగ్గర నిల్చుని అడిగింది.

వంటగదిలోంచి ఆ ఇంటి ఇల్ల ు రాలేదు.

అక్కడికెప్పుడొచ్చేశాడో శ్యా లరావు వచ్చాడు. అతని భా ్య వంటింట్లోనే కాదు, ఆ ఇంట్లోనే లేదు. పురుడి పుట్టింటికి వెళ్లింది. పెళ్ళాల పుట్టింటికి వెళ్తే మగాళ్ళకు ఆటవిడుపుగా వుంటు దని వాదించే వాళ్లల్లో శ్యా లరావు కూడా ఒకడు.

''రొటీన్ లైఫ్ నుంచి కొంత డీ యేషన్. కొంత రిలీఫ్. చక్క గా బయట ఏది కావాలంటే అది పొందవచ్చు). ఆ చులు వేరు. ఆ కాలక్షేపాలు వేరు అని తనూ అనుకుంటుంటాడు. అయితే వా కోసం ఇల్లు, ఒళ్ళు గుల్ల చేసుకునే రకం కాదు. తేరగ వస్తే అనుభవించే మేగానీ దేనికీ పైసా తగలె ్టే రకం కాదు. కాదు కనుకనే డాబామీద పిట్ట డ పని కాంట్రాక్టర్‌కు అ జెప్పినా సెలవు పెట్టి దగ్గరుండి చూసుకుంటున్నా ు. ఇంటిపనే కాదు, వంట పని కూడా తనే చూసుకుంటున్నాడు. అందుకే ంటగదిలోంచి వచ్చిన శ్యామలరావు 'ఏమిటి కావాలని ?' నోటితో అడగకుండ ముఖమంతా నవ్వు పులుము కుని కనుబొమ లెగురవేస్తూ అడిగాడు.

నాగమ్మకు నవ్వు రాలేదు. త ొచ్చినదెందుకో చెప్పి నిల్చుంది.

శ్యామలరావు లోపలినుండి స్టీలు కేరియర్ ఇస్తూ చేయి తాకించాడు.

చేయి తగులకుండా ఇవ్వడా కి బోలెడు అవకాశం వుంది కానీ కావాలనే తన చేయి తాకాడని నాగమ్మ స ులువుగానే గ్రహించింది. టీ తెచ్చేసరికి మళ్ళీ శ్యామలరావు కూడా మేడమీద న్నాడు. టీ తాగేక పని జోందుకుంది. పని చేస్తున్నంతసేపు మేస్త్రీ రెండర్థా మాటలు ఆపలేదు. ఆ మాటలకు శ్యామల రావు విరగబడి నవ్వడమే నాగమ్మ భరించలేకపోతోంది.

పొద్దుగుంకింది. పనివాళ్ళు ఇంటిముఖం పట్టారు.

★ ★ ★

నాగమ్మకు నిద్ర పట్టడంలేదు. పక్కమీదనుంచి లేచింది. కుండలోంచి మంచినీళ్లు తాగింది. దాహం తీరలేదు. పక్కకు తిరిగి చూసింది.

పక్కన తనతో కష్టం సుఖం పంచుకోవాల్సిన మొగుడు పడుకుని వున్నాడు. గుప్పుమంది సారా వాసన. అది తనకు కొత్త కాదు. అతని పక్కకు తిరిగి ఛాతీ మీద చేతులు వేసింది. చలనం లేదు. తుమ్మెదల్లా బొద్దుగా వున్న మీసాలను సున్నితంగా మెలితిప్పింది. ఆ మొద్దు శరీరంలో చలనం. కళ్ళు విప్పి చూసాడు. ఒళ్ళు విరుచుకుని లేచాడు. జేబులు తడుముకుని ఆలోచనల్లో పడ్డాడు.

''నాగూ...నాగూ''

నాగమ్మ నిద్ర నటిస్తోంది.

''ఒలే నాగూ...లెగు'' అని జబ్బ గట్టిగా ఊపుతూ పిలిచాడు.

నాగమ్మ అప్పుడే తెలివి పడిందానిలా కళ్ళువిప్పి చూసింది.

''డబ్బులేయే'' హుంకరించినట్టు అడిగాడు.

'పన్లోంచి ఒంటిమీద తెలివి లేకుండా వచ్చినా జేబులో డబ్బులు సంగతి మర్చిపోలేదు. అంత మైకంలోనూ ఆ డబ్బులు తియ్యబోతే తియ్యనిచ్చేవాడు కాదు. పెనుగులాడి పెనుగులాడి మతిలేకండా పడిపోయాడు. మత్తు దిగాక మళ్లీ డబ్బులే గుర్తొచ్చాయి' అనుకుంటూ ఏమీ ఎరుగనిదానిలా ''ఏం డబ్బులు?'' అంది.

''నీయమ్మ. ఇయ్యెహె...నీ యూసాలు నాదగ్గర కాదు'' అరిచాడు.

''అబ్బ! నాను తియ్యనేదంటే నమ్మడే మనిషి'' అని ముద్దుగా, మురిపెంగా విసుక్కుంది. డబ్బుకోసం చూసుకునే మనిషికి ముద్దు, మరిపాలు కనబ డవు. అంతే! సారా తాగిన కోతి నిప్పు తొక్కింది.

''మర్యాదగా అడిగితే నువ్వెందుకిస్తావే'' అంటూ నాగమ్మను ఒక్క ఉదు టున కిందకు తోసాడు. దభ్‌దభ్‌మని పిడిగుద్దులు గుద్దేడు. కాళ్లతో కుమ్మాడు.

చెయ్యెత్తి మళ్లీ కొట్టబోతున్నవాడల్లా ఆగిపోయాడు. డబ్బులు తీసుకుని ''ఏటివి? ఏటవే ఇవి'' అంటూ నాగ మ్మని ఒక్కతాపు తన్ని విసురుగా బయ టికొచ్చి సారాకొట్టు వైపు నడిచాడు.

నాగమ్మ ప్రయత్నిస్తే ఒక్క దెబ్బ కూడా తన ఒంటిమీద పడకుండా కాసు కోగలదు. తనుగాని తిరిగి కొడితే దెబ్బకు కిందపడేలా కొట్టగలదు. కానీ కొట్టలేదు. కనీసం తిట్టలేదు. మొగుడు కొట్టినందుకు బాధపడడంలేదు. తనను మొగుడు కొట్టడం కొత్తకాదు.

పక్కలోకి వెళ్లి తాపులు కాయడం మాత్రం ఇదే మొదటిసారి. అందుకు బాధగా ఉంది, అవమానంగా వుంది.

వలచి ఒళ్ళో వాలితే ఇలాగ ప్రవర్తిం చడం? ఇలాగ పరువు తీయడం?

తను కోరుకున్నది పొందు, అతను కావాలనుకుంది మందు. ''ఛీ పాడు బ్రతుకు'' అని విసుక్కుంటూ గుడిసె లోంచి బయటకొచ్చింది. బయట చల్లగా వుంది. గాయపడిన మనసుకు వెన్నపూ

## జీవితం నిత్య తనంగా ాలంటే ?



మనం ఆనందంగా వుంటూ, పక్కవారికి ఆనందం కలి గించగలిగితే జీవితం ఉత్సాహంగా, నిత్యనూతనంగా గడిచిపోతుంది. స్వార్థరహితమైన విశాల హృద యంతో ఉదారంగా ఉండడం నేర్చు కుంటే, ఎవరైనా సంతోషంగా ఉండ గలుగుతారు. ఇతరులను కూడా సంతోషపెట్టగలరు. తీరిక వేళల్లో వృత్తికి భంగం కలగకుండా వివిధ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్ టూండాలి. నలుగురి మధ్య మసలుకోవడం, ఇచ్చిపుచ్చు ోవడం లాంటివి అల వాటు అవుతాయి. ఇంకొకరికి మ సహాయం అవసరమని తెలుసుకున్నప్పుడు చేయగలిగినం సహాయం చేసి తీరాలి. అందరి శ్రేయస్సుకి పనికివచ్చే మం ) పనికి అనుకూలమైన వాతావరణం ఏర్పడినప్పుడు సంఘ శ్రేయస్సు కోసం శక్తివం చన లేకుండా సహాయపడటం నేర కోవాలి. ''ఎవరెలాపోతే నాకెందుకు?'' అనే ధోరణి అన్ని ళలా మంచిది కాదు.

సంఘశ్రేయస్సు కోసం మీరు పాటుపడుతున్నప్పుడు ఇతరులు ఏమనుకుంటారో అనే ఆందోళన ఉండకూడదు. మీరు చేసే మంచి పని ఏదైనా ఇతరుల మెప్పుకోసం కాదు. సంతోషం గా ఉండడం అంటే మిమ్మల్ని మీరు పూర్తిగా మరచిపోయి మీ ఆప్తులకు, స్నేహితులకు అంకిత భావంతో సహాయం చేయాలి.

సంతోషంగా జీవిస్తూ ఇతరులను సంతోషపెట్టాలంటే అన్ని విషయాల గురించి ఏ కొంచెమైనా తెలిసి వుండాలి. హాస్యప్రవృత్తిని అలవ రుచుకోవాలి. ఇతరులు చెప్పేదానిని పూర్తిగా, శ్రద్ధగా వినాలి. ఎదుటివారి అభిప్రాయాలను గ్రహించగలగాలి. మీ మటుకు మీరు సంతోషంగా ఉంటూ ఇతరులను సంతోషపె ట్టగలిగితే, విశాల దృక్పథం ఏర్పడుతుంది. తద్వారా జీవితం నిత్యనూతనోత్సాహంతో విరాజిల్లుతుంది. జీవితం సదా నిత్య నూతనంగా ఉండడానికి సూత్రం ఒక్కటే. ''ఆనందంగా వుండండి. ప్రక్కవారిని ఆనందంగా వుండనివ్వండి''

**-సింధు**

తలా వుంది. మరి లోపల పడ కోవాలని అనిపించలేదు. ఎంచం బయటకు తెచ్చుకుంది. మేను వాల్చింది. వీ కు చూసింది.

ఆకాశంలో మేఘాలు దూ పింజెల్లా తేలిపోతున్నాయి. చందమామను అల్లరి పెడుతున్నాయి. కళ్ళుమూ బుగ్గ గిల్లి పారిపోతున్నాయి. వాటిని పట్టుకో లేక చందమామ తంటాలు పడు న్నాడు. చూస్తున్న నాగమ్మ శ్చర్యపోయింది. చందమామ స్థానంలో శ్యామల వు. మబ్బుల పల్లకి మీద గాడు. తనవెంట పడుతున్నాడు. చుక్కల లోకంల కి రమ్మని పిలుస్తున్నాడు.

కళ్ళు మూసుకుంది. కలల్లో డే.

కళ్ళు తెరిచి చూసింది. కను ముందూ వాడే.

మరోపక్క తాగుబోతు మొగ డు, వాడి హింస.

భయపెడుతున్నాయి, బాధ పెడుతున్నాయి, బందీని చేస్తు న్నాయి.

కోడి కునుకు...ఎప్పుడు పట్ట ందో తనకే తెలీదు.

★ ★ ★

శ్యామలరావుకు పిచ్చెక్కినట్లు ది. పక్కమీద అసహనంగా పొర్లుతున్నాడు. కంటిముందు నాగమ్మ అందాలు లజడి రేపుతున్నాయి. ఆర చేస్తున్నాయి.

మేస్త్రీతోపాటు పనిలోకి వ ్ర నాగమ్మను చూసిన మ క్షణం మతిపో యింది. కళ్ళు చెదిరే సోయగం. ష్టపం. కోక కనిపించగానే కళ్ళు కనబడని రోగం తిరగబెట్టింది.

'నాగమ్మ లేబర్ క్లాసు మనిషి. గాంతో సెక్స్ ఏమిటి?' అను కోలేదు. ''లేబర్ క్లాసు మనిషి కనుకే సులువుగా పోద్ది. వాళ్ళకు మానాభిమానాలు వుండవు గాక వుండవు. అలాంటిది కాక తే మేస్త్రీతో ఆ ఇక ఇకలూ, పకపకలూ ఏమిటి?'' అనుకున్నాడు.

శ్యామలరావులో వ్యాధి ప్రకో ంచింది. పొద్దస్తమానం నాగమ్మకోసం తపిస్తు న్నాడు, నాగమ్మ పేరే జపిస్తున్నాడ . నాగమ్మ మైకంలో వున్న శ్యామలరావు–

ఇలాంటి మైకంలోనే తన సెక్ర కొలీగ్ చెయ్యి పట్టుకోబోం ళ్ళు ఊడగొ ట్టించుకున్న సంగతి మర్చిపోయా . సరదాగా నాలుగురోజు వుండడానికి వచ్చిన మరదలితో సరసం ఆడబో చీపురుకట్టతో జరిగిన సం రాన్ని కూడా పక్కన పెట్టేసాడు.

పైగా వరాలమ్మను లోబర్చు న్న సంగతిని గుర్తుకు తె కుని మీసాలు మెలేసుకున్నాడు. వరాలమ్మ ఇంత ముందు ఇంకేదో పని జరి నప్పుడు వచ్చిన మరో ఆడకూలీ.

'నాగమ్మ లేబర్క్లాస్ మనిషి. హకరిస్తుంది. నాగమ్మ ఏ చేసినా ఫర్వా లేదు. ఒక్కసారి ఊ అంటే చాలు, జన్మంతా ఆ సుఖం చాలు. నాగమ్మను డైరె క్టుగా అడిగేస్తే ఒప్పుకుంటుంద వ్యవహారం ఇప్పుడిప్పుడ అక్కడిదాకా వచ్చింది. మొదట్లోనున్న బెట్టు లేది డు. కళ్ళతో సైగ చేస్తున్నా కావాలని చేతు లు తగిలిస్తున్నా మౌనంగా వుంటో ది. మౌనం అర్ధాంగీకారం. క ఊరుకోకూ డదు. ఇలాంటి వ్యవహారాల్లో మగ గుం మనమే ముందడుగు వె యాలి' అనుకు న్నాడు. అప్పటిగ్గానీ మనసు శాం ంచ లేదు, కళ్ళు మూతలు పడలేదు.

★ ★ ★

మరో రెండురోజులు గడిచాయి

ఆరోజు కూడా నాగమ్మ మొ డు తాగి పడుకున్నాడు.

ఆరుబయట మంచంలో నాగవ .

నాగమ్మ ఇన్నాళ్ళూ సర్దు పో యింది. వాడి తాగుడు, వాగుడు త కు పడకపోయినా తన పడక మ చ్చు కుంది. ఏనాటికైనా తన నడక మ చ్చు కుంటాడని ఆశపడింది. కానీ మ త

దిగజారిపోతాడనుకోలేదు. 'జన్మల మళ్లీ ఆడి పక్కలోకెళ్తే ఒట్టు' అనుకుంది.

నాగమ్మ ఇంతకుముందు కూడా ఇలా చాలాసార్లు అనుకుంది. వాడు తాగి ఒళ్ళు హూనం చేసినప్పుడల్లా తాడు తెంపేసుకోవాలనుకునేది. ఏ గంగలోనో దూకి చచ్చిపోవాలని అనుకునేది. అయితే ఆవేశం చల్లబడ్డాక తను ఆలోచించింది. తప్పు అని గ్రహించింది.

నాగమ్మ కష్టజీవి. ఎంత కష్టమైనా ఎదురొడ్డి నిలవడమే నేర్చుకుంది. అందుకే బ్రతకడమే తప్ప చావు మన చేతుల్లో లేదని తెల్సుకుంది.

అయితే క్రమేణా ఆ ఓర్పు నశిస్తోంది. బతుకు నిస్సారంగా, దుర్భరంగా గడుస్తుంటే భరించలేకపోతోంది. రెక్కలు ముక్కలయ్యేలా పనిచేసి ఇంటికొస్తే ఓ ముద్దూమురిపెం లేదు. మొగుడితో అచ్చటా ముచ్చటా లేదు. అలసిన శరీరానికి కొంత రిలీఫ్ కావాలి. ఆటవిడుపు కావాలి. కనీసం కడుపున పుట్టిన పిల్లలున్నా ఆ లోటు తీరేది.

నాగమ్మకు పిల్లలు లేరు. ఉంటే మొగుడు పెట్టే బాధల్నే కాదు, మొగుడ్నే లెక్కచేసేది కాదు. తన కడుపున ఓ కాయకాస్తే తను ఈ బాధల లోకాన్నే మరచిపోగలదు. తన బిడ్డతో హాయిగా మరో ప్రపంచంలో గడపగలదు. అందుకు దేవుడి దయతోపాటు మనిషి ప్రయత్నమూ అవసరమనుకుంది.

ఎవరేమనుకుంటే ఏం? తను తల్లి కావాలి.

తన ఒంట్లో వున్నది ఉప్పు, కారం కాదు, బిడ్డలమీద మమకారం.

'వాడు తనను పట్టించుకోకపోయినా తనే ముందడుగు వేయాలి' గట్టిగా తీర్మానించుకుంది.

ఆ తీర్మానాన్ని ఆచరణలో పెట్టాలని ప్రయత్నించింది. జన్మలో వాడి పక్కలోకి వెళ్లకూడదని వేసుకున్న ఒట్టు తీసి గట్టుమీద పెట్టింది. తన పరువాల్ని కంచంలో అందంగా పేర్చి మంచంమీద వడ్డించింది.


వాటిని ఇష్టపడి ఆరగించేవాడిలా కాకుండా కష్టపడి ముగించేవాడిలా తోచే వాడు, లేచేవాడు. అయినా తను ఎలాంటి అసంతృప్తికి తావిచ్చేదికాదు. తన కోరిక వేరు.

రేపుమీద ఆశతో చూస్తుంటే వీపుమీద పిడిగుద్దులు పడ్డాయి. 'చచ్చినా ఇక వాడి జోలికెళ్లకూడదు' అనుకుంది. సంసార సుఖం లేకున్నా తన సంసారమేదో తాను ఈడ్చగలను' అని నిర్ణయంగా భావించింది.

అందుకే మంచం బయటకు ఈడ్చుకుంది. ఆవేళ్టినుంచి నాగమ్మ మరి లోపల పడుకోవడం లేదు. మంచంమీద నాగమ్మ పడుకుందేగానీ నిద్ర రావడం లేదు. ఆకాశం వంకే రెప్పవెయ్యకుండా చూస్తోంది.

ఆశ్చర్యం. ఆకాశంలో చందమామ లేదు.

రెక్కల గుర్రంమీద శ్యామలరావే అటూ ఇటూ తిరుగుతున్నాడు. కాంక్ష నిండిన కళ్ళు ఒకదాని వెనుక ఒకటిగా చూపుల తూపుల్ని సంధిస్తున్నాయి. అవి మెల్లగా, చల్లగా స్పృశిస్తున్నాయి. ఎక్కడెక్కడో హాయిగా వుంది. తీయగా వుంది. వయసు ఏదో పోరుతోంది. మనసూ అదే కోరుతోంది.




బుద్ధి చీవాట్లేస్తోంది.

కులానికి, కూటికి తక్కువైనా తను ఎప్పుడూ గీత దాటలేదు.

తనమీద ఎవ్వరైనా కన్నేస్తే నాగుపాములా లేచేది. కానీ శ్యామలరావు నాగస్వరం ఊదుతున్నాడు. పరవశిస్తోంది తప్ప పడగ విప్పలేకపోతోంది.

'పెళ్లయినదాన్ని, నాతో నీకేం పని? వచ్చినదారిన పొమ్మని' శ్యామలరావుకి చెప్పలేకపోతోంది. కలల కౌగిట్లోకి కాస్సేపు, కలత నిద్రలోకి కాస్సేపు జారిపోతోంది.

★ ★ ★

పని జోరుగా సాగుతోంది.

టీ టైమ్ అయింది. మేస్త్రీ తనకు మూడ్ లేదన్నాడు.

టీ కోసం జంక్షన్‌కు వెళ్లాల్సిన బాధ నాగమ్మకు తప్పింది.

శ్యామలరావు తను టీ తయారుచేశానన్నాడు. వచ్చి తీసుకోమన్నాడు.

వంటగది ముందు నిల్చుండగానీ నాగమ్మలో ఏదో తెలీని బాధ.

''మంచినీళ్ళు కావాలా?'' అడిగాడు శ్యామలరావు.

ముందు వద్దంది. తర్వాత కావాలంది.

మంచినీళ్ళు ఇస్తూ చేయి తగిలించలేదు. నొక్కి వదిలాడు.

నీళ్ళ గ్లాసు చుర్రుమంది.

టీ గ్లాసుతో ఆమె తుర్రుమంది.

పని పరుగెడుతున్నా నాగమ్మ పరధ్యానంగా ఉంది. మేస్త్రీ కేకలతో ఈ లోకంలోకి వచ్చింది. పని ఎత్తిపెట్టి మేస్త్రీ భోజనానికి లేచాడు.

కేరియర్ విప్పుకుని కూర్చున్న మేస్త్రీకి కొంచెం దూరంగా కూర్చుంది నాగమ్మ. చిన్న పొట్లం విప్పి బన్ రొట్టె తీసింది.

''అదేమే... అన్నం తెచ్చుకోలేదా?'' అడిగాడు మేస్త్రీ.

లేదన్నట్లు తల అడ్డంగా ఊపింది.

''ఏం.. వంట చెయ్యలేదా?'' అడిగాడు. ''మా తమ్ముడు తాగొచ్చి గొడవ చేసాడా?'' అన్నాడు.

నాగమ్మ మౌనంగా వుండిపోయింది. మేస్త్రీకి అర్థమైంది. నాగమ్మ కాపురంలో కలహాల సంగతి మేస్త్రీకి తెలుసు. దాంతో ''సర్లే.. ఇలారా.. ఇదే ఇద్దరం సర్దుకు తిందాం'' అన్నాడు.

మరిడయ్య పనిలో వున్నంతసేపూ ఎంత ఆటపట్టిస్తాడో, మామూలుగా వున్నప్పుడు పనివాళ్ల కష్టం గురించి కూడా అంతలా పట్టించుకుంటాడు. అందుకే అతడంటే పనివాళ్లకు ఎంత గౌరవం.

అయినప్పటికీ నాగమ్మకు ఆత్మాభిమానం ఎక్కువ.

మేస్త్రీ బలవంతం చేశాడు. అయినా వినలేదు. ''నాకు రొట్టె వుందికదా నువ్వు తిను'' అంది.

శ్యామలరావు ప్రత్యక్షమయ్యాడు. భోజనం చేద్దుగాని రమ్మని పిలిచాడు.

కష్టం కలిగినప్పుడే ఆదుకోవాలి. కష్టాల్లో ఆదుకున్నవాడ్ని ఏ స్త్రీ మర్చిపోదు. మనసులో నిలుపుకొంటుంది. ఈ సంగతి శ్యామలరావుకు తెల్సినంతగా మరెవరికీ తెలీదు.

''ఎల్లే.. నాకు చాలదని కదా నాను పిలిచినా రాలేదు. ఓనరుగోరు పెడతానంటే తిండానికి ఏమీ? ఎల్లెల్లు'' మేస్త్రీ అనునయంగానే మందలించాడు.

ఇద్దరి బలవంతం ఎక్కువైంది. నాగమ్మ వెళ్లక తప్పలేదు. మౌనంగా కదిలింది.

కంచం చేతికిచ్చాడు. దాన్ని అందుకుని బయటకు వెళ్లబోతున్నదాన్ని వెళ్లనీయకుండా చేయి పట్టుకున్నాడు.

''ఇక్కడే తిను.. ఫర్వాలేదు'' అన్నాడు.

నాగమ్మ కంచం విసిరికొట్టలేదు. శ్యామలరావును కసిరికొట్టలేద

నెమ్మదిగా.. నెమ్మది నెమ్మదిగా చేయి విడిపించుకుంది. అక్కడే ఓ మూలన కూర్చుంది. అన్నం కలిపి ఓ ముద్ద నోట్లో పెట్టుకోబోయి చటుక్కున ఆగిపోయింది.

నెయ్యి వాసన! అది తనకు పడదు.

కలిపిన అన్నం పారేయడానికి మనసేమిరా తను ఇష్టపడదు. ఎలాగోలా కష్టపడి తినేసింది. కంచం కడగటానికి బయటకొచ్చింది.

మేస్త్రీ అన్నం తినేసి చిన్న కునుకు తీస్తున్నాడు.

కడిగిన కంచం తీసుకెళ్లి ఇచ్చింది.

శ్యామలరావు అందుకున్నాడు. కంచాన్ని కాదు–నాగమ్మ చేతిని. సన్నగా నొక్కుతూ సూటిగా చూసాడు.

కళ్లల్లో ప్రేమ మంత్రం!

మునివేళ్లల్లో కామ తంత్రం!

నాలుగు కళ్లూ కల్సుకున్నాయి. నాలుగు చేలుతూ బిగుసుకున్నాయి.

నాగమ్మకు ఒకటే గాభరా.

అతను మరింత దగ్గరికొచ్చాడు. రెండు భుజాలపై చేతులు వేసి దగ్గరకు లాక్కున్నాడు.

చెట్టంత మనిషి పిట్టలా ఒదిగిపోయింది. సన్నని సెగ!.. నెమ్మదిగా పెద్దదవుతోంది. అణువణువునూ దహిస్తోంది. గమ్మత్తుగా వున్న ఆ మంటను ఆనందంగా సహిస్తోంది. తను ఎక్కడుందో, ఏవిటి చేస్తుందో మరిచిపోయింది. గట్టిగా.. ఇంకా గట్టిగా అతడ్ని హత్తుకుని మైమరిచిపోయింది.

శ్యామలరావులో ఏ మూలనో వున్న కొద్దిపాటి బెరుకు కూడా పోయింది. టైమ్ వేస్ట్ చేయకూడదు అనుకున్నాడు.

చీర మీద చెయ్యి వేశాడు. ఆమె వారించింది. అతను ఊరుకోలేదు. ఊడదీసాడు.

సరిగ్గా అదే సమయంలో నాగమ్మ ఒక్కసారిగా 'ఓక్'మంది. వస్తున్న వాంతిని ఆపుకొంటూ ఎటాచ్డ్ బాత్‌రూమ్‌లోకి పరుగుతీసింది.

కాస్సేపటికి బాత్‌రూమ్‌లోంచి గుండెలకు చేతులు అడ్డంగా పెట్టుకుని వచ్చిన నాగమ్మ తల దించుకొని నిల్చుంది.

ఆమె చుబుకాన్ని ఎత్తి తనవైపు తిప్పుకున్న శ్యామలరావు ఒక్కసారి కంగారుపడ్డాడు.

ఆమె ఏడుస్తోంది.

శ్యామలరావు మతిపోయింది.

''ఆకలిగా వున్న నాకు అన్నం కనిపించగానే ఆశ పడ్డాను. అది నా ఒంటికి పడదన్న సంగతి కానుకోలేకపోయాను. నేనలాంటిదాన్ని కానండి'' అంది బట్టలు కట్టుకుంటూ.

స్వర్గం చేజారిపోతుంటే సహించలేకపోయాడు. గొడవ పడితే పోయేది తన పరువేనని ఆగిపోయాడు. కాని ఉక్రోషం పట్టలేకపోయాడు. చడామడా నాలుగు తిట్టి వదిలేద్దామని అనుకొని ఆలోచిస్తూ ఒక్క క్షణం ఆగాడు.

''ఏటి నీ ఒంటికి పడకపోడానికి మేస్త్రీ పాటి చెయ్యనా?'' అన్నాడు వెటకారంగా.

''ఔను బాబు! మేస్త్రీలు మీలాటోళ్లముందు మాతో ఇకటాలాడబట్టే మేం చులకనైపోయాం. తెల్లారి లెగిసాక వాళ్లదగ్గర పనిచేయకపోతే మా బతుకులు గడవవు. వాళ్ల మాటలకు చీమూ నెత్తురూ లేనోళ్లగా పౌరుషం ఒగ్గేసినాం అనుకోకండి. తెచ్చుకోవడం లేదంతే. వాళ్ల నవ్వుల్లో నవ్వు కలిపినంతమాత్రాన అరిగిపోయేటిది నేదు. అందుకే సరదాగా వుంటాం. సంతోషంగా పనిచేసుకుంటాం. మధ్యలో మీరేదో ఆశపడ్డారు. నా బాధలు నావి. మాయచేశాయి... మాట పడేలా చేశాయి. నన్నొదిలేయండి బాబూ...'' అంటూ వెనక్కి తిరిగి చూడకుండా బయటకు వెళ్లిపోయింది నాగమ్మ. ★

